కర్నూలు | నంద్యాల
వార్త
25 నవంబర్ 2022 శుక్రవారం పేజీలు 4

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలే ధ్యేయం..

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ విడియోకాన్ఫరెన్స్

**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త:** సుస్థిర అభివృద్ధే లక్ష్యాల అభివృద్ధికి సంబంధించిన సర్వేను లక్ష్యాల సాధనను వేగవంతం చేయాలని రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ అదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, డిఆర్వో పుల్లయ్య,హౌసింగ్ పిడి రామశేషు, ఆర్‌డబ్ల్యు ఎస్ఇ మనోహార్ విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్‌లలో గృహనిర్మాణాలు గడువులోగ పూర్తిచేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిశనివారం జిల్లో హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను హౌసింగ్ యాప్‌లను అప్‌లోడ్ చేయాలన్నారు. ఇసుక, సిమెంటు, స్టీలు, నిర్మాణ మేటిరియల్ లబ్దిదారులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ అవాజ్ యోజన పథకం కింద మంజూరైన గృహాలను యుద్ధప్రాతిపదికన గ్రౌండింగ్ చేయాలని అదేశించారు. ప్రతి లేవుట్‌కు రహదారి, నీటి వసతి, విద్యుత్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# వైసిపి పాలనలో.. ప్రతి గడపకు న్యాయం..!

- గడప గడపలో సంక్షేమ నిబద్ధత..
- ముచ్చటగా మూడో రోజు ఎంఎల్‌ఎ కోసిగిలో పర్యటన..



**కోసిగి, నవంబరు 24, ప్రభాతవార్త** సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్‌ఆర్ పార్టీపై ప్రతి గడపలోని ప్రజలు ప్రేమ, ఆప్యాయతను చూపుతున్నారని ముఖ్యంగా జగనన్న పాలనలో ప్రతి గడపకు న్యాయం జరుగుతుందని మంత్రాలయం ఎంఎల్‌ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. గురువారం కోసిగిలోని రెండో సచివాలయం పరిధిలోని పలు వీదులను సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డిలతో కలసి ఎంఎల్‌ఎ బాలనాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం 82వ రోజు కార్య క్రమాన్ని నిర్వహించారు.. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానలు ఎంఎల్‌ఎకు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బాలనాగిరెడ్డి వీదుల్లోని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని వివరించి మూడేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లను ప్రజలకు అందించారు.. అనంతరం ఆయా వీధులోన్ని స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలసుకుని వాటిని పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన అనేక రకాల సంక్షేమ పథకాలతో ప్రతొ ఒక్కరు లబ్ది పొందారన్నారు..కులాల,మత పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి జగనన్న పాలనలో ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు.. ముఖ్యంగా జగన్‌మోహన్ రెడ్డి దార్శనికతతతో రూపుదిద్దుకున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో గడప గడపలో సంక్షేమ నిబద్ధత స్పష్టంగా తెలుస్తుందన్నారు.. మరీ ముఖ్యంగా పేదల జీవితాల్లో ఆత్మ గౌరవం పెంపొందింపజేసే దిశగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు.. మహిళా సాధికారత లో భాగంగా అన్ని సంక్షేమ పథకాలతో అగ్రతాంబూలం మహిళలకే కేటాయించి ఆడపడుచుల తోబుట్టువు అయ్యారని తెలిపారు.. యావత్ భారతావని దృష్టి సారించేలా పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు కొనసాగుతున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగిల్ విండో అధ్యక్షులు మఠం మహాంతేష్, తహశీల్దార్ రుద్రగౌడ్, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ, యువ నాయకులు మఠం జగదీష్‌స్వామి, సంజిపోగు రాజేష్, ఐకేపి ఏపియం సత్యమ్మ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



# పార్టీ ప్రతిష్ట పెంచేందుకు సైనికుడిలా పనిచేస్తా..!

## కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడిగా.. నగర మేయర్ బి వై రామయ్య

**కర్నూలు మున్సిపాలిటి, నవంబరు 24, ప్రభాతవార్త:** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట పెంచేందుకు సైనికుడిలా పనిచేస్తామని వైసీపీ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన నగర మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. గురువారంమున్సిపల్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, పండ్లు, శాలువలు, బోకేలతో బివై రామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తానని మనమందరం కలిసికట్టుగా పనిచేస్తామని వర్గ విభేదాలకు తావులేకుండా సమన్వయంతో వచ్చే ఎన్నికల్లో మళ్లి విజయఢంకా మోగిద్దామన్నారు. జిల్లా పార్టీ పగ్గాలు మళ్లి ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నగర అద్యక్షురాలు సితార సత్యనారాయణమ్మ, వీరలింగాయుత్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రగౌడ్, కార్పొరేటర్ పుల్లమ్మ, నాయకులు సిహెచ్ మద్దయ్య, ధనుంజయ అచారి, బత్తుల లక్ష్మయ్య, ఉప్పర సురేష్, ముస్తాపా, మధు, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గుడ్‌షెప్పర్డ్ పాఠశాల విద్యార్థి అత్మహత్యయత్నం

## - యాజమాన్యం వేధింపులే అత్మహత్యయత్నం

**నందా ్యల క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం ఎన్‌జిఒ కాలనీలో ఉన్న గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న వశికర్ అనే విద్యార్థి గురువారం పాఠశాల పై అంతస్థు నుండి త్మహత్యయత్నానికి పాల్పడ్డారు. సిఐ ప్రభకార్‌రెడ్డి వివరాల మేరకు ఇలా ఉన్నాయి. వశికర్ అనే విద్యార్థి గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో చదువుతున్నాడు. విద్యార్థి తండ్రి పుల్లయ్య అర్మీలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థి గుడ్‌షెప్పర్డ్ పాఠశాల హాస్టల్‌లో ఉంటున్నారు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న సిఐ హుటాహుటిన గుడ్‌షెప్పర్డ్ పాఠశాలకు చేరుకున్నారు. ఆయనతో పాటు ఎంఇఒ బ్రహ్మం నాయక్ కలిసి జరిగిన అత్మహత్యయత్నంపై విచారణ చేశారు. విద్యార్థులను వశికర్ అత్మయత్నంపై విచారణ చేశారు. వశికర్ హాస్టల్‌లో ఉండడానికి ఇష్టం లేదని తోటి విద్యార్థులు సిఐకి తెలిపారు. అంతేకాక మానసికంగా వత్తిడిలకు గురయి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో తేలింది. ప్రమాదపరిస్థితుల్లో ఉన్న విద్యార్థిని హాస్పటల్‌కు తరలించారు. కాలుకు ప్రమాదమైన గాయాలు అయ్యాయని డాక్టర్లు నిర్ధారించారు. ఈమేరకు విచారణ చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు. తమకుమారుడు పాఠశాల యాజమాన్యం, హాస్టల్ వారి వేధింపులు, వత్తిళ్ల తాళలేక అత్మహత్యయత్నానికి ప్రయత్నించారని తల్లివాపోయింది.



# పెండింగ్ కేసుల దర్యాప్తులు పకడ్బందీగా చేయాలి

## - జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో శిక్షణా కార్యక్రమం : జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్

**కర్నూలు క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:** కేసుల దర్యాప్తులో పోలీసు అధికారులు, సిబ్బంది వృత్తిపరమైన సామర్థ్యం, నైపుణ్యం పెంచుకునేలా చేయడమే ఈశిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 25 మంది జూనియర్ ఇన్వెస్టిగేషన్ పోలీస్ అఫీసర్స్‌కు, 25 మంది కంప్యూటర్ కానిస్టేబుళ్ళకు కర్నూలు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో దర్యాప్తులలో, వృత్తిలో సాంకేతిక పరిజ్ఞాన మెలకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.9వ బ్యాచ్‌లో భాగంగా మొత్తం 50 మంది పోలీసులకు, జూనియర్ పోలీస్ ఇన్వెస్టిగేషన్ పోలీస్ అఫీసర్స్‌గా, కంపూ ్యటర్ కంప్యూటర్ కానిస్టేబుళ్ళగా తీర్చిదిద్దేందుకు వారం రోజుల పాటు ఈశిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. జూనియర్ ఇన్వెస్టిగేషన్ పోలీస్ అఫీసర్స్, కంపూ ్యటర్ కానిస్టేబుళ్ళతో పనితీరుపై అరాతీశారు. కేవలం దర్యాప్తులో అందరు బాధ్యతగా పనిచేయాలన్నారు. వృత్తిలో సాంకేతిక పరిజ్ఞానంపై (సిసిటిఎన్ఎస్) అవగాహన కలిగి ఉండి పెండింగ్ కేసులను తగ్గించాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు చేపట్టి పోలీస్ అధికారులకు దర్యాప్తుపై కంప్యూటర్ కానిస్టేబుళ్ళకు సాంకేతిక పరిజ్ఞానంపై మెలకువలను, సలహాలు, సూచనలు ఇచ్చి దిశానిర్ధేశం చేశారు. కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటాద్రి, వెంకట్రామయ్య, నాగభూషణం, సిఐలు శివశంకర్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమించుకుంటే..చంపేస్తారా..!



**పెద్దకడుబూరు, నవంబరు 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ మురవని గ్రామంలో ఇద్దరు ప్రేమికులు కలిసి పెళ్లి చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలో పిహెచ్‌సిలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న సుకన్య,వీరేష్‌లు ఇద్దరు కొంతకాలంగా ప్రేమించుకుంటు న్నారు. కుటుంబ సమేతంగా పెళ్లి చేసుకోవాలని అనుకున్నారు. కానీ ఇరువురి కుటుంబ సభ్యులు పెళ్లికి అంగీకరించలేదు. దీంతో ఈ ఇద్దరు ప్రేమికులు పెళ్లి చేసుకుని ఎమ్మిగనూరులో నివాసం ఉంటూ కాలం గడుపుతున్నారు. అయితే గురువారం రోజు సుకన్యను ఎమ్మిగనూరు నుంచి మురవనికి మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లేందుకు వీరేష్ బయలుదేరాడు. అయితే సుకన్య కుటుంబీకులు కొన్ని రోజుల నుంచి వీరేష్‌పైన దాడి చేయడానికి రిక్కీ ఏర్పాటు చేశారు. గురువారం మురవనికి వచ్చే దారిలో సుకన్య తండ్రి కుటుంబీకులు కలిసి ఒక ఆటోలో మోటర్ సైకిల్‌ను ఢీకొనడం జరిగింది. అయితే సుకన్యను అక్కడి నుండి తోసివేసి వీరేష్‌ను వేటకొడవలితో మరియు గండ్రగొడ్డలతో వీరేష్ తల,మోకాలుపై వేటు వేసి పరారయ్యారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న వీరేష్‌ను గమనించిన స్థానికులు అక్కడికి చేరుకుని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై సిఐ ఎరిసేవలి,ఎస్ఐ శ్రీనివాసులు పరారీలో ఉన్న సుకన్య తండ్రి వారి కుటుంబీకులను 48గంటల్లో పుట్టకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మిగనూరు సుపత్రిలో వీరేష్ చికిత్స పొందుతున్నారు.

# దొంగ ఆరెస్ట్.. నగదు రికవరీ..!

- 24గంటలోపే దొంగను గుర్తించిన పోలీసులు
- సిఐపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**ఎమ్మిగనూరు క్రైం నవంబర్ 24 ప్రభాతవార్త:** పోలీస్ ఈ పేరు వినగానే ప్రజల్లో ఓ భరోసా కలుగుతుంది. పోలీసు లేని సమాజం ఊహించలేం. అరాచకవాదులు, సంఘ విద్రోహ శక్తులు పెట్రేగిపొయినప్పుడు సామాన్యులకు ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. సమాజంలో పోలీసు వ్యవస్థకు మంచి గుర్తింపు ఉంది.అలాంటి మంచి గుర్తింపును ఎమ్మిగనూరు పట్టణ సిఐ మధుసుధన్ రావుకు దక్కింది. ఎమ్మిగనూరు పట్టణంలో దొంగతనం జరిగిన 24గంటల వ్యవధిలోనే దొంగజాడను పసిగట్టి దొంగను అరెస్ట్ చేసి దోపిడి సోమ్మంత రికవరీ చేసి భాదితులకు భరోసా కల్పించిన తీరుపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే..ఎమ్మిగనూరు పట్టణంలోని బిలాల్ మసీద్ వెనుకల నివాసం ఉంటున్న కటిక నజీర్ అహమ్మద్ ఇంట్లో ఉన్న బీరువాలో రూ.3,50,000ల నగదును బుధవారం దొంగలించడం జరిగింది. దీంతో బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫీర్యాదు చేయడంతో పట్టణ సిఐ స్పందించి కేసు నమోదు చేయడం జరిగింది. దీంతో సిఐ మధుసుదన్ రావు దర్యాప్తు వేగవంతం చేసి ఒక్క రోజులోనే దొంగ జాడను పసిగట్టి ఎమ్మిగనూరు పట్టణంలోని చాకలి వీధికి చెందిన కటిక ఫారుక్ తండ్రి షేక్షావలి అదుపులోకి తీసుకున్నారు. దొంగను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి నగదు రూ.3,50,000లను స్వాధీనం చేసుకొని, ముద్దాయిని రిమాండ్‌కు పంపడమైనదిని తెలిపారు.

# టిడిపి నేతలకు.. సిగ్గుండాలి

- : అబాద్దాలను నమ్మించేందుకు మరీ ఇంత దిగజారుడా...
- : కరపత్రాలను ముద్రించుకుని విషప్రచారం చేస్తారా...
- : ఎన్నికల అఫిడవిట్ ఆస్థులనుకూడా అక్రమం అంటారా
- : ఎవరు ఏ స్థాయినుంచి వచ్చారో తేల్చుకునేందుకు 'రెడీ'
- : మంత్రి బుగ్గన క్లీన్‌చిట్ అంటూ బాబే రికార్డు ఇచ్చారు



**డోన్, నవంబరు 24, ప్రభాతవార్త** పచ్చి అబద్దాలతో ప్రజలను నమ్మించేందుకు కరపత్రాలే ఏకైక సాదనంగా భావించే టిడిపి నాయకులకు కొంచెమైనా సిగ్గుందాయని వైకాపా నాయకులు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్థులనుగురించి మిడిమిడి జ్ఞానమున్న ఎవరినడిగినా అవి రికార్డెడ్‌గా కనబర్చిన ఆస్థులన్నీ చెప్తారని అయితే వాటిని కూడా కరపత్రాల్లో ముద్రించి ఇవి అక్రమంగా సంపాదించినవిగా చూపించి నమ్మించే ప్రయత్నం చేస్తున్న టిడిపి నాయకులను ఏమనాలన్నారు. బుర్రవుండే పనులు చేస్తున్నారా లేక అభివృద్ధితో మంత్రి బుగ్గన జనామోదం పొందేవిదానాన్ని చూపి పిచ్చెక్కి ఇలా ప్రవర్తిస్తున్నారో వారికే తెలియాలన్నారు. బుగ్గన వందేళ్ళ చరిత్రను చూద్దామని ఎక్కడైనా మచ్చకూడా కన్పించదని ఎవరు ఏ స్థాయినుంచి వచ్చారో బహిరంగంగా తేల్చుకునేందుకు వైకాపా నేతలు సవాల్ చేసారు. పట్టణంలోని మంత్రి బుగ్గన రాజారెడ్డి స్వగృహంలో గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మీట్ కార్పోరేషన్ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామచంద్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుస్సేన్, వైకాపా సీనియర్ నాయకులు టిఇ దినేష్‌గౌడ్, పోస్ ప్రసాద్ తదితరులు ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. మంచి చేసే వారిని ప్రజలు ఆశీర్వదిస్తారని అభివృద్దే ధ్యేయంగా మంత్రి బుగ్గన పనిచేస్తున్నారని అన్నారు. జనాల్లో అభివృద్ధి అంటే బుగ్గన, బుగ్గన అంటే అభివృద్ధి అన్నట్లు తెలిపోయిందని, పల్లెల్లో ముఠాకక్షలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, చిల్లర పంచాయితీలు లేకుండా లా అండ్ ఆర్డర్‌ను పూర్తిగా అదుపులో వుంచుతూ మంచి పరిపాలనను అందిస్తుంటే ఇక తమకు మనుగడ వుండదని భావించి టిడిపి నేతలు కరపత్రాల పంపిణీలకు శ్రీకారం చుట్టారన్నారు. అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్థులన్నీ రికార్డుల్లో ఎవరడిగినా ఇస్తారని అవి ఎప్పుడో పక్కా రిజిస్ట్రేషన్లు అయిన ఆస్థులని వాటినికూడా కరపత్రాల్లో ముద్రించి అక్రమమన్నట్లు ప్రజలను నమ్మించాలనుకోవడం బట్టి చూస్తే ఎంతటి నీచానికి ఒడిగట్టారో అర్థమవుతొందన్నారు.

2లో

# లింగ వివక్షతను విడనాడాలి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు

**కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :** లింగ వివక్షతను విడనాడి, స్త్రిల పట్ల గౌరవ, మర్యాదలతో మెలగడం వలన సమాజంలో ఉన్నత స్థానంలో ఉంటామని జిల్లా కలెక్టర్ సూచించారు.గురువారం చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లా అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు నవంబరు 25 నుంచి డిసెంబర్ 23 వరకు లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా అధికారుల అవగాహన కోసం వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం మండల మరియు గ్రామస్థాయిలో కూడా నిర్వహించడానికి గాను ఏ రోజున ఏ కార్యక్రమం నిర్వహించాలి అనేదానిపై గైడ్లెన్స్ జారీ చేసి ఉన్నారని వివరించారు. ఇందులో మండల స్థాయి అధికారులైన ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఐసిడిఎస్, ఎన్ఆర్ఈజీఎస్, డిఆర్డిఏ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగంగా ఉంటు గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు లింగ వివక్షతను అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దీని సంబంధించి మండలాలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింసను గుర్తించటం, లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా గళమెత్తటం, లింగ ఆధారిత హింసను పరిష్కరించటం మద్దతు కొరటం, లింగ ఆధారిత హింస నుండి బయటపడిన వారిని ప్రోత్సహించటం మరియు మద్దతు తెలపటం కోసం గ్రామీణ ప్రాంతాలలోని మూడు లక్షల ముప్పై రెండు వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి లింగ వివక్షతపై గ్రామాల్లోని మహిళలకు కూడా ఒక నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ లింగ వివక్షత పై జిల్లా అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి గారు, కర్నూలు నగర పాలకసంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.5.76 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్24,ప్రభాతవార్త :** శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి,అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండిల లెక్కింపు గురువారం నాడు శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఆద్వార్యంలో లెక్కింపును నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే దేవస్థానానికి రూ.5,76,42,564/-ల నగదు రాబడిగా లబించింది.ఈ హుండి ఆదాయాన్ని భక్తులు గత 22 రోజులలో సమర్పించడం జరిగింది.ఇంత అదిక మొత్తంలో హుండీ రాబడి లబించడం ఇదే మొదటిసారిగా కావడం విశేషం.ఈ నగదుతో పాటు 391 గ్రాముల 200 మిల్లిగ్రాముల బంగారు,08 కేజీల 410 గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా 294 యు.ఎస్.ఏ డాలర్లు,కెనడా డాలర్లు 1,115,యు.ఎ.ఇ.ధిరహమ్స్15, సింగపూర్ డాలర్లు 2,సౌది రియాల్స్ 1475,మొదలైన విదేశీ కరెన్సీకూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి.కాగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి సభ్యులు మేరాజోత్ హనుమంతు నాయక్,మండలి ప్రత్యేక ఆహ్వానీతులు తన్నీరు ధర్మరాజు, అన్ని విభాగాల అదికారులు, సిబ్బంది,మరియు శివసేవకులు ఈ హుండి లెక్కింపులో పాల్గొన్నారు.



# శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.13 కోట్లు

**మంత్రాలయం,నవంబర్ 24,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నవంబర్ నెలకు గాను(36 రోజులు)3,13,33,093 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు.నగదు లెక్కింపు పూర్తికాగా కాయిన్స్ లెక్కింపు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నగదును శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వెల్లడించారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో ఈ హుండీ ఆదాయం లెక్కించినట్లు తెలియజేశారు.



# నడిరోడ్డులో చెత్తబండి..!

- అధికారులకు కనబడదా..?
- కమిషనరు గారు మీకోరూలు... మాకోక రూలా?
- టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి





**నంద్యాల విద్య, నవంబరు 24, ప్రభాతవార్త:** నిత్యం ట్రాఫిక్‌తో, వాహనాలతో రద్దీగా ఉన్న ఈప్రాంతంలో నడిరోడ్డుపై చెత్తబండి పెట్టి ప్రజలకు దుర్వాసనతో సతమతమ వుతున్న అధికారులకు కనిపించడం లేదా అంటూ రాష్ట్ర టిడిపి బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో మున్సిపల్ అధికారులు అక్రమణలను అడ్డదిడ్డంగా తొలగించారు. ఒక్కరోజు సమయం ఇవ్వండి అని వేడుకున్నా అధికారులు, కమిషనరు కనికరించలేదు. స్థానిక కల్పనా సెంటర్‌లో నడిరోడ్డుపై చెత్తకుండిలు ఏర్పాటుచేసి అందులో చెత్తను తీయ్యకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని అరోపించారు. రోడ్డుపై చెత్తాడబ్బాలు పెట్టి అందులో చెత్త వేసి అంతా ఇక్కడే వేస్తున్నారు. రాకపోకలకు అడ్డంగా ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదు. 10వ వార్డు ప్రజలు ఎన్నిసార్లు కమిషనరుకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ధర్నాయే శరణ్యమంటూ పేర్కొన్నారు. నడిరోడ్డుపై ఉన్నచెత్త అధికారులకు కనిపించకపోవడం విశేషం.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల విరాళాల సేకరణ



**బనగానపల్లెరూరల్, నవంబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం పట్టణంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఏ.కౌసల్యాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌసల్యాదేవి మాట్లాడుతూ దేశంలో సమాజ,సామరస్యం కోసం,భిన్నత్వంలో ఏకత్వం కోసం, శాంతిభద్రతల కోసం,అనాధ పిల్లలకు చేయూత కోసం విరాళాలు సేకరించినట్లు ఆమె తెలిపారు. మనదేశంలో లక్షల మంది పిల్లలు అనాధలుగా జీవితాన్ని గడుపుతున్నారని వారిని ఆదుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతని ఆమె పేర్కొన్నారు. అలాగే ఐక్యూ ఏపీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.బడేసాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 19వ తేది నుండి 25వ తేది వరకు జాతీయ సామరస్య దినాలను జరుపుతున్నారని అందువల్ల విద్యార్థులు ,అధ్యాపకులు బనగానపల్లెలోని ప్రజలందరూ సంక్షేమ నిధికి కొంత విరాళాన్ని ఇచ్చినట్లయితే దేశంలో ఉన్న అనాథపిల్లలను ఆదుకున్నట్లవుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. స్వామి వివేకానంద చెప్పినట్లు మానవసేవే మాధవసేవ అని దేశం కోసం ప్రతిఒక్కరు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు ఇచ్చి అనాధ పిల్లలకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వం ెరెడ్డి, రవికుమార్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతలకు.. సిగ్గుండాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రజలు అమాయకులు కాదని అన్నీ తెలుసని ఎవరు మంచిచేస్తారో ఎవరు ముంచేందుకు రాజకీయాలు చేస్తున్నారో తెలుసుకోలేని అజ్ఞానులు ఎవ్వరూ లేరని దేశంనాయకులు బావిస్తే బుగుంటుందన్నారు. ఇసుక దొరకని గ్రామాల్లోకూడా ఇసుక దందాలు, పేకాట క్లబ్‌లుకూడా లేని ఊర్లో పేకాట నిర్వహణలు, కబ్జాలే లేకుంటే భూకబ్జాలు వాటికి ఇన్‌చార్జిలు అంటూ ఆరోపణలు చేయడం ఎవరికి మీ నంగనాచి మాటలన్నారు. సర్వే నెంబర్లతోపాటు ప్రభుత్వానికి, ఎన్నికల కమీషన్‌కు సమర్పించిన ఆస్థులు, పన్నులనుకూడా రాద్దాంతం చేయడం ఎంతటి విషమ సంస్కృతియని ఆరోపించారు. కర్నాటక రాష్ట్రంలోని సిరూర్‌లో మంత్రి తనయుడి పేరుతో ఉన్నా ఆస్థులు పూర్వీకులనుంచి సంక్రమించిన ఆస్థులుకూడా అక్రమమంటూ చెప్పడం మరీ నీచమన్నారు. టిడిపి నాయకులు పేదల పట్టాలను కబ్జాలు చేసి లక్షలకు లక్షలుగా విక్రయించి అక్రమంగా సంపాదించడం అందరూ అలానే అనుకుంటే మీ పప్పులుడకవని బేషరతుగా దేశంనేతలు మంత్రికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. ఆరోపించిన వాటిలో ఏ ఒక్కటిని రుజువు చేసేందుకైనా బహిరంగచర్చకు సవాల్ విసురుతున్నట్లు వారు ప్రకటించారు. సమావేశంలో వైకాపా నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఆర్ట రమణ, కొండపేట సతీష్, కోఆప్షన్ సభ్యులు కొత్తపల్లి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కో ఆప్షన్ సభ్యులు మృతి



**గోనెగండ్ల నవంబరు 24 ప్రభాతవార్త :** గోనెగండ్ల మాజీ కో ఆప్షన్ సభ్యులు హసన్ సాహెబ (75) అనారోగ్యంతో గురువారం ఉతయం మృతి చెందాడు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు నందు కమీషన్ మర్చెంట్‌గా ఉన్నారు. హసన్‌సాహెబ్ మృతి చెందిన విషయం తెలుసుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ మర్చెంట్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు, టౌన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ ప్రతాప ఉరుకుందయ్యశెట్టి, కార్యదిర్శ న్యాయవాది జగన్నాధరెడ్డి, కందనాతి శ్రీనివాసరెడ్డి, రాజు, రవీంద్రబాబు, సుభాన్, యూకే రఘు, అనిల్, ముస్తాక్‌లు హసన్ మృతదేహనికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. కో ఆప్షన్ సభ్యులుగా ఉన్న సమయంలో గోనెగండ్ల అభివృద్ధి కి తన వంతు కృషి చేశాడని కొనియాడారు. మృతునికి ఇద్దరుకొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

## చారిటబుల్‌కు ట్రస్టుకు విరాళం



**కోవెలకుంట్ల ,నవంబరు 24, ప్రభాతవార్త :** మంగపల్లె గ్రామంలో నిర్మించిన పెద్దిరెడ్డితిమ్మారెడ్డి చారటబుల్ ట్రస్టుకు దస్తగిరిరెడ్డి రూ 5లక్షల విలువ చేసే చెక్కును విరాళంగా అందించారు. కోవెలకుంట్ల సంజామల మండలంలోని మంగంపల్లె గ్రామంలో తన తండ్రి జ్ఞాపకార్థము నిరి ్మంచిన చారటబుల్ ట్రస్టుకు తనకు ప్రభుత్వం అందించిన రూ 5లక్షల చెక్కులను విరాళంగా సమర్పించారు. మంగంపల్లె గ్రామంలో జని ్మంచి నంద్యాలో గురురాఘవేంద్ర విద్యా సంస్థలను నడుపుతున్న దస్తగిరిరెడ్డికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించిన వైయస్‌ఆర్ అచీవ్మెంట్ అవార్డును అందించింది. అవార్డుతో పాటు రూ 5లక్షల విలువ చేసే చెక్కును అందించింది. అయితే దస్తగిరెడ్డి తన సొంత గ్రామమైన మంగంపల్లెలో తన తండ్రి జ్ఞాపకార్థము నిర్మించి ఉచితంగా సేవలు అందిస్తున్న పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఉచిత అసుపత్రికి ఈ చెక్కును విరాళంగా అందించారు.

## ఘనంగా థ్యాంక్స్ గివింగ్ డే వేడుకలు




**ఎమ్మిగనూరు నవంబర్ 24 ప్రభాతవార్త:** స్థానిక నారాయణ పాఠశాలలో ఏజిఎం రమేష్ కుమార్ అధ్వర్యంలో థ్యాంక్స్ గివింగ్ డే ను ఘనంగా జరుపుకు న్నారు. ఈసంధర్బంగా పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో పాఠశాలకు పంపిన విద్యార్థులకు పాఠాలు చెప్పి సమాజంలో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దే ఉపాద్యాయులకు విద్యార్థులు కృతజ్ఞతాయుతంగా తెలిపే కార్యక్రమమే థాంక్స్ గివింగ్ డే అని ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులకు కృతజ్ఞత భావం కలిగి ఉండాలని తెలియచేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ కొండలరావు, ఏఓ జాకీర్ హుస్సేన్ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలను తెలియచేశారు.

## ఆదారు కేంద్రానికి సద్వినియోగము చేసుకోండి



**కోవెలకుంట్ల నవంబరు 24, ప్రభాతవార్త :** ఆదారు కార్డు లేనిదే నేడు ఏ పని జరుగదు. అలాంటి అదారు కార్డు కోసం నిత్యము రద్దీని నివారించేందుకు ప్రభుత్వం చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా అదారు కేంద్రము ఏర్పాటు చేసిందని దానిని తల్లులు సద్వినియోగము చేసుకోవాలని సిడిపిఓ పద్మావతి చెప్పారు. 5సంవత్సరాల లోపు ఉన్న పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అదారు కేంద్రాలను మంజూరు చేసింది. అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని ఉన్న బాస్కరు మీ సేవ కేంద్రానికి దీనిని మంజూరు చేసింది. ఈ కేంద్రాన్ని గురువారము సిడిపిఓ పద్మావతి లాంచనంగా ప్రారంబించింది. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ ప్రస్తుతము అదారు కార్డు చాలా ముఖ్యమైనది దానికి పొందడానికి బాస్కరు మీ సేవ కేంద్రంలో అందుబాటులో ఉందని చెప్పారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను బనవాసి వద్ద ఏర్పాటు చేయాలి



**కర్నూలు విద్య నవంబర్ 24 ప్రభాతవార్త:** కేంద్రం ప్రభుత్వం దేశంలో ఉన్న గిరిజన విద్యార్థులకు నవోదయ తరహాలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాలలో, కేంద్రం పాలిత ప్రాంతాలలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఏర్పాటు చేస్తూ ఉంది. అందులో భాగంగానే మన రాష్ట్రంలో కర్నూల్ జిల్లాలో స్కూల్ ను ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారని, కావున ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్న ఆదోని ఎమ్మిగనూరు మధ్యలో ఉన్న బనవాసీ లో ఏర్పాటు చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మోపీరి సూర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల కృష్ణ డిమాండ్ చేశారు. బనవాసి ప్రాంతంలో కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, అక్కడ ఏర్పాటు చేయటం ద్వారా ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని నియోజికవర్గలలోని గిరిజన పిల్లలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఇప్పటికే బనవాసి ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉందని, అన్నీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున అక్కడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కావున అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. స్థానిక ట్రైబల్ అధికారి శ్రీనివాస్ కుమార్ కలిసి వినతిపత్రం అందచేశారు.

## తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు జారీచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, నవంబరు 24, ప్రభాతవార్త:** ఎస్సీలు కానీవారికి సమాజంలో బిసి వర్గానికి చెందిన కొందరికి తప్పుడు కులధృవీకరణ పత్రాలు జారీచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మాలమహానాడు కార్యదర్శి సోగరాజు మునయ్య డిమాండ్ చేశారు. కర్నూలు రెవిన్యూ అధికారి నాగేశ్వర్‌రావకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండల తహాశీల్దార్ గతంలో ఎస్సీ మాదాసు కురువ, మాదారి కురువలకు ఎస్సీ ధృవీకరణ పత్రాలు ఇచ్చారని అరోపించారు. 2019, 2020 సంవత ్సరాల్లో మమత, శివలక్ష్మీ, చంద్రశేఖర్‌లకు అప్పటి తహాశీల్దార్ తప్పుడు సర్టిఫికెట్లను జారీచేశారని ఆయనపై క్రిమినల్ చర్యలుచేపట్టాలని అధారాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం 02-11-2022 తరువాతనే ఎస్సీ మాదాసి కురువ, మాదారి కురువలకు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది. కానీ అంతకుముందే ఈ అధికారి ఎలా దొంగసర్టిఫికెట్లు ఇస్తారని ఆరోపించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో విచారించి దొంంగసర్టిఫికెట్లు రద్దుచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు రాజ్‌కుమార్, సగినాల సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిగ్రస్థులకు ఉచిత పౌష్టికాహార పంపిణి

– వైసీపీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు



**నంద్యాల హాస్పటల్, నవంబరు 24, ప్రభాతవార్త:** జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధ్వర్యంలో క్షయవ్యాధి గ్రస్థులకు వైసీపీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సొంత నిధులతో 8 మందికి 6 నెలల పాటు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి అనేది భయంకరమైన వ్యాధి కాదని దానికి బయపడాల్సిన అవసరం లేదని ముఖ్యంగా ఈ వ్యాధి నివారణకు సకాలంలో మందులు తీసుకోవడంతో పాటు పౌష్టికారహారం తీసుకున్నట్లయితే ఈ వ్యాధి నుంచి విముక్తిపొందవచ్చని ఆయన సూచించారు. బొమ్మల సత్రంలోని 8 మంది వ్యాధిగ్రస్థులకే కాకుండా నంద్యాల పట్టణంలో ఇంకా ఏవరైనా ఉంటే వారికి కూడ తనవంతు సహాయంగా ప్రతినెల పౌష్టికారహారాని ్న అందిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారులు, అడిసనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డా.సునీత, డా.బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో నేడు టెండర్ల వేళాలు

**మహానంది, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో వివిధ టెండర్ల వేలాలు నిర్వహిస్తున ్నట్లు ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా పాదరక్షల నిర్వహణ, ప్రసాదాల సరుకుల సరఫరా, ప్రసాదం తయారీ, కంప్యూటర్ పరికరాలు, షాపులకు సంబంధించిన వేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈటెండర్లలో పాల్గొని హెచ్‌పాటదారులు దక్కించుకోవాలన్నారు.

## ఎస్‌డబ్ల్యూఎం షెడ్‌లను పరిశీలించిన డీఎల్‌పీఓ



**గడివేముల, నవంబర్24, ప్రభాతవార్త ;** గడివేముల మంలంలోని గడివేముల, చిందుకూరు, కొరటమద్ది, దుర్వేసి గ్రామ పంచాయతీల్లోని సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌లను గురువారంనాడు డివిజనల్ పంచాయతీ అధికారి ఎన్.రాంబాబు పరిశీలించారు. ఆయా గ్రామాలోల ఎస్‌డబ్ల్యూఎం షెడ్‌లను రిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది విధి నిర్వహణలో కచ్చితమైన సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పక పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎస్‌డీజీ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఈఓపీఆర్‌డీ కాశిక్‌బాషా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

## పెసరవాయి గ్రామంలో తోటబడి



**గడివేముల, నవంబర్24, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని పెసరవాయి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు మిరప పొలంలో తోటబడి, పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర సస్యరక్షణలో భాగంగా తెల్లదోమ, తామర పురుగుల నివారణకు, పసుపు నీలిరంగు మరియు తెలుగు జిగురు అట్టలను పొలంలో ఒక ఎకరానికి 20 నుంచి 30 అట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తున అమర్చుకోవాలని, ఎర్రపంటగా బంతిపూలు కంచ పంటగా జొన్న, మొక్కజొన్నను వేసుకోవాలని రైతులకు సూచించారు. మొవ్వ, కుళ్ల తెగులు, బొబ్బర తెగులుకు కారకాలైన తామర పురుగులు తెల్లదోమలను సమగ్ర సస్యరక్షణ పద్ధతుల్లో నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ నాగార్జునరెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించాలి



**గోనెగండ్ల నవంబరు 24 ప్రభాతవార్త :** రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న వేదవతి, గుండ్రేవుల, సిద్దేశ్వరం, ఆర్‌డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కర్నూలులో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. రాయలసీమ యూనివర్సీటికి రూ.100 కోట్లు కేటాయించాలని గోనెగండ్ల, మంత్రాలయం, ఆళ్లగడ్డ, కోడుమూరు, ప్రాంతాలలో ప్రభుత్వ డిగ్రీ కాళాశాలలను ఏర్పాటు చేయాలని, అలాగే నంద్యాల, డోన్ ప్రాంతాలలో మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీని, ఆలూరు ప్రాంతంలో జింకల పార్కు, డోన్‌లో మైనింగ్ కళాశాల, జిల్లాలో ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధి కై నిధులు కేటాయించాలన్నారు. జూపాడుబంగ్లాలో అగ్రికల్చర్ హబ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కర్నూలు లోని ప్రభుత్వం ఆసుపత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసేందుకు నిధులు విడుదల చేయాలన్నారు. ప్రతి మండల కేంద్రలంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

**గోనెగండ్ల నవంబరు 24 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలలో ఐదు గ్రామాల్లో ఖాళీగా ఉన్న 8 వలంటీర్ల పోస్టులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 8 పోస్టులకు గాను 15 మంది ధరఖాస్తు చేసుకొగా ఇంటర్వ్యూలకు 13 మంది హాజరయ్యారన్నారు. హెచ్ కైరవాడిలో 3, అలువాలలో 2, పెద్దమరివీడులో1, పెద్దనేలటూరులో 1, గాజులదిన్నె లో1 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎంపిక చేసిన వారికి త్వరలో సమాచారం అందజేస్తామన్నారు.

## పూలే విగ్రహానికి స్థలం కేటాయించాలి

ఎమ్మిగనూరు నవంబర్ 24 ప్రభాతవార్త:

బిసి కుల సంఘాల ఐక్యవేదిక తరుపున జ్యోతిరావ్ పూలే విగ్రహనికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డికి వినతి పత్రం అందచేశారు. విగ్రహం స్థలానికి కమిషనర్ తో మాట్లాడి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి ఆడహక్ కమిటి సభ్యులు యంఆర్ శ్రీనివాసులు, గడిగే లింగప్ప, పాండు, రంగస్వామి, ప్రసాద్, ఉషా స్వామి, జాలవాడి శ్రీనివాసులు, యుకె రాజు, వీరేంద్ర, వడ్డె బజారి, బిసి సంఘాల నాయకులు పాల్గోన్నారు.

## స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




**నంద్యాల హాస్పటల్, నవంబరు 24, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రంలో గుడ్‌షెపర్డ్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి వశికర్ మిద్దెపై నుంచి దూకిన సంఘటనలో విద్యాశాఖాధికారులు, పోలీసులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ డిమాండ్ చేశారు. పాఠశాలలో విచ్చలవిడిగా ఫీజులు దోపిడితో తల్లిదండ్రులపై జులుం విదిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసలూచేసి విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు వత్తిడికి గురిచేస్తున్నారని తెలిపారు. గతంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థులను వేదిస్తుందని అందోళన చేసినప్పటికి విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. పాఠశాల గుర్తింపును రద్దుచేసి సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో దశలవారిగా ఉద్యమాలుచేస్తామని హెచ్చరించారు. దస్తగిరి, నవీన్, నాని, వంశీ, వినయ్, నాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువకు మార్చి దాకా నీరివ్వాలి

**తుగ్గలి, నవంబరు 24, ప్రభాతవార్త :** హంద్రీనీవా కాలువకు మార్చి నెల చివరి వరకు నీళ్లు వదిలి రైతుల పంటపొలాలను ఆదుకోవాలని రాంపురం వైసిపి నాయకులు గంగాధర్, ఓబులేషు, కృష్ణయ్య, రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ హంద్రనీవా కాలువకు ఇరువైపులా వందల ఎకరాల్లో పంట సాగు చేసుకున్నారని అయితే హంద్రీనీవా కాలువకు నీటిని నిలిపివేయడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఇదేవిషయమై జొన్నగిరిలో రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజకు వచ్చిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చెబుతానని చెప్పారన్నారు.

## కోలుకోలేక లైన్‌మెన్ మృతి



**మంత్రాలయం, నవంబర్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో రమణ నాయక్(28) అనే లైన్‌మెన్ ఈ నెల 12న తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత ్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అయితే లైన్‌మెన్ కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు మాధవరం ఎస్ఐకిరణ్ విలేకరులకు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. కోసిగి మండలం అగసనూరు గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ గాయపడ్డ సంఘటన పాఠకులకు తెలిసిందే. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పాదయాత్ర జయప్రదం చేయాలి

**ఆలూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** ఆలూరు పట్టణం నుండి జంగమ అర్చక, వీరశైవ లింగాయత్ సంఘం యూత్ తరపున చేపట్టిన శ్రీశైలం జగద్గురు మహా పాదయాత్రను జయప్రదం చేయాలని వీరశైవ లింగాయతీ యువక సంఘం నాయకులు మల్లి స్వామి, రాజశేఖర్ స్వామి, చిప్పగిరి జనార్ధన్ స్వాములు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా గురువారం స్థానిక సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం చివరి వారంలో పట్టణం నుండి శివస్వాములు, శ్రీశైల మల్లికార్జున స్వామి పాదయాత్ర చేపట్టిన జగద్గుర మహాపాదయాత్ర గురువారం కర్నూలు చేరుకున్న సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రతిఒక్కరు మల్లికార్జున స్వామిని దర్శించుకుని దిగ్విజయంగా తిరిగి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయతి సంఘం, జంగమ అర్చక సంఘం నాయకులు భోగేశ్వర స్వామి, రామదుర్గం కుమార్‌గౌడ్, సూరి, హేమారెడ్డి, మంజు, అనిల్ తదితరులున్నారు.

## స్త్రీలపై జరుగుతున్న హింసా నివారణపై సదస్సు..



**కోసిగి, నవంబరు 24, ప్రభాతవార్త :** నేటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనలను నివారించేందుకు గాను ఆర్డీటి సంస్థ నేతృత్వంలో గురువారం అవగాహన సదస్సు ను నిర్వహించారు.. అంతర్జాతీయ స్త్రీ హింసా నిర్మూలన దినం సందర్భంగా స్థానిక ఎస్సీ కమ్యూనటి హాలు నందు ఆర్డీటి ఎటిఎల్ కృష్ణయ్య అధ్యక్షతన మంత్రాలయం మండలం, కోసిగి మండలంలోని పలువురు భార్యభర్తలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు.. ఈ సందర్భ:గా ఆర్డీటి రీజినల్ మేనేజర్ డైరెక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఏటిఎల్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి సమాజంలో ఉన్న స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి భార్య భర్తలు గౌరవ ప్రదమైన సంసార జీవితాన్ని జీవించాలన్నారు.. ముఖ్యంగా సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, దౌర్జన్యాలు అరికట్టే బాధ్యతలను గ్రామస్థాయిలో ఉండే సోషల్ యాక్షన్ టీమ్ లీడర్లు సవర్ధవంతగా నిర్వర్తించే విధంగా ప్రోత్సాహించడం కోసమే ఈ అవగాహన కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.. ప్రముఖ న్యాయవాది వీరేష్, ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి, ఆర్డీటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా కార్తీక పూజల పర్వదిన వేడుకలు

– మొక్కులు తీర్చుకున్న ప్రదీప్‌రెడ్డి



**సుంకేశ్వరి(మంత్రాలయం), నవంబర్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో కార్తీక పూజల పర్వదిన వేడుకలను గ్రామ ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలోని ఈశ్వరస్వామి దేవాలయంలో భక్తులు, గ్రామ ప్రజలు ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామ చావిడి నుండి ఉచ్చయిని భక్తుల హర ్షధ్వనులమధ్య బాణసంచా కాల్చుతూ ఊరేగించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పర్వదిన వేడుకల్లో వైసిపి యువనేత వై.ప్రదీప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ ముక్కరన్న, మాజీ ఎంపిటిసి రఘునాథ్‌రెడ్డి, నాయకులు అంజినప్ప, కర్రెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లపై చిన్న వ్యాపారస్థులు బ్రతకడం నేరమా?




**కర్నూలు మున్సిపాలిటి, నవంబరు 24, ప్రభాతవార్త:** స్మార్ట్ సిటిలో ఫుట్‌పాత్‌లపై చిన్నవ్యాపారస్థులు బ్రతకడం నేరమా అని రోడ్డు సైడ్ చిన్నవ్యాపారస్థుల సంఘం సిఐటియు నగర అధ్యక్షులు ఎస్ఎండి షరీఫ్ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ ముందు రోడ్డుసైడ్ చిన్నవ్యాపారస్థుల సంఘం అధ్వర్యంలో నూర్ అహమ్మద్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం, నగర కమిషనరు కలిసి కుట్రలు చేస్తున్నారని ఆ రకంగాచిన్న వ్యాపారస్థులకు పొట్టకొట్టడం సరైంది కాదన్నారు. చిన్నవ్యాపారస్థులపైన పోలీసుల ద్వారా దౌర్జన్యాలు చేయించడం, ట్రాఫిక్ పోలీసులతో పెట్టి కేసులు పెట్టించడం ఈరకంగా టార ్చర్ చేయడాన్ని రోడ్డుసైడ్ చిన్నవ్యాపారస్థుల సంఘం సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చిన్నవ్యాపారస్థులందరికి ప్రభుత్వం రక్షణ కల్పించి భద్రత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. చిన్నవ్యాపారస్థులందరిని సమీకరించి పెద్ద ఎత్తున అందోళన, పోరాటాలు చేస్తామని వైసీపీ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు, నగరపాలకసంస్థ కమిషనర్ అధికారులకు గట్టి హెచ్చరికను జారీచేశారు. కార్యక్రమంలో మహాబూబ్ బాష, అబ్దుల్ రహిమాన్, ఎం రాజు, జమాలయ్య, జావీద్, అబ్దుల్లా, గౌష్, షబ్బిర్, లక్ష్మీదేవి, మహేశ్వర్మ, ఖారద్, సయ్యద్, జయరాం, ఎల్లప్ప, ఆరీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే అభివృద్ధి ; ఎమ్మెల్యే తోగరు ఆర్థర్



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే తోగరు ఆర్థర్

**నందికొట్కూరు, నవంబర్24, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ అన్నారు. నందికొట్కూరు నుంచి అల్లూరు రహదారి వైపు రూ.65 లక్షలు నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధ్యే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నాడన్నారు. ఆర్థిక పరిస్థితులను లెక్కజేయకుండా ప్రజా సంక్షేమ పథకాలను పక్కాగా సీఎం అమలు పరుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, బ్రాహ్మణకొట్కూరు, నందికొట్కూరులకు చెందిన సింగిల్‌విండో చైర్మన్‌లు మద్దూర్ హరిసర్వోత్తమ్‌రెడ్డి, సగినెల హుసేన్, సర్పంచ్ పుల్లయ్య, వైకాపా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకుర్, అధికారులు సురేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సున్నిపెంట గ్రామ పంచాయితీకి నిధులు మంజూరు చేయండి



విడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్నర పిఆర్ కమిషనరు

**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త:** జిల్లాలో నూతనంగా ఏర్పాటు అయిన సున్నిపెంట గ్రామ పంచాయితీకి నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనరు కోన శశిధర్‌ను కోరారు. గురువారం వెలగపూడి నుంచి కమిషనరు అన్ని జిల్లాల కలెక్టర్లుతో, జేసిలతో విడియోకాన ఫ్రెన్స్ నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ సున్నిపెంట గ్రామ పంచాయితీకి 15వ ఆర్థికసంఘం నిధులు విడుదల చేయాలని, పంచాయితీ ఎన్నికలు కూడ నిర్వహించలేదని కమిషనరు దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత ప్రతిపాదనలు పంపాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా తడి పొడి చెత్తలను వేరుచేయడంతో అదర్శగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైయస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే పనులు వెంటనే పూర్తిచేయాలని పేర్కొన్నారు. అన్ని మున్సిపాలిటిలు, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి సంపూర్ణ పారిశుద్ధ్యమే లక్ష్యంగా పనిచేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను కమిషనరు కోరారు. విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టరుతో పాటు పంచాయితీరాజ్ ఎస్ఇ రాంమోహన్, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిపిఓ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ఇ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ : ఎంఎల్‌ఏ

### - ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం
### - ఎంఎల్‌ఏ వై.బాలనాగారెడ్డి



ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంఎల్‌ఏ

**కాచాపురం (మంత్రాలయం), నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో నూతన ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తామనితెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.20 లక్షలతో ఈ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మరో రూ.70 లక్షలతో పరమాన్‌దొడ్డి తాండ, మాధవరం గ్రామంలోని మంత్రాలయం రోడ్డు, గంగమ్మ గుడివద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీలలో తాగునీటి పైప్‌లైన్ పనులు త్వరలోనే చేపట్టనున్నట్లు వెల్లడించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఎంఎల్‌ఏకు దుశ్శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ వేదస్వరూప, సిఐ భాస్కర్, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పద్మ, కాంట్రాక్టర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన దేవరగట్టు హజరత్ అల్లావలి దర్గా ఉరుసు ఉత్సవాలు



భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు లింగమయ్య స్వామి

**ఆలూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దేవాలయం సమీపంలో వెలసిన హజరత్ అల్లావలి దర్గా ఉరుసు ఉత్సవాలు గురువారం వైభవంగా ముగిసినట్లు నిర్వాహకులు లింగమయ్య స్వామి, ప్రభాకర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీకమాసంలోని ఆఖరి అమావాస్య నాడు ముస్లిం మాసమైన మహబూబ్ సుభాణి గ్యార్మీ చివరి రోజున హజరత్ అల్లావలి ఉరుసు ఉత్సవాలు నిర్వహించబడతాయన్నారు. అందులో భాగంగా 22న స్వామి వారిగంధం, 23న ఉరుసు, 24న జియారత్ కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయన్నారు. గత 16సం॥ల నుండి ఈ ఉరుసు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఉత్సవాల కోసం అనంతపురం, కర్నూలు, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి దేవరగట్టు చట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, సూర్యనారాయణ, రసూల్‌ఖాన్, అనిల్, సుధాకర్, రహంతుల్లా, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, నాడు-నేడు ఫేస్2 నిర్మాణానికి భూమి పూజ



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బి.వై.రామయ్య

**కల్లూరు, నవంబర్24, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 29వ వార్డు అరుణానగర్ మరియు సప్తగిరి నగర్‌లలో దాదాపు రూ.50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు కర్నూలు మేయర్ బి.వై.రామయ్యలు పాల్గొన్నారు. అలాగే సొసైటీ కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు ఫేస్2 కింద రూ.20లక్షలతో అదనపు తరగతి గదులు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, స్థానిక వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ సానా శ్రీనివాసులు, జయరాముడు, మిద్దె చిట్టెమ్మ, ఈవో శ్రీనివాసులు, తిరుమలేష్ గౌడ్, వైసీపీ కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఏజీపిగా ఎస్ అంజనప్ప

**ఆదోని లీగల్, నవంబరు 24, ప్రభాతవార్త :**

నూతన ఏజిపిగా ఎస్ అంజనప్ప నియామకమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఎస్ అంజనప్పను ప్రభుత్వ న్యాయవాదిగా నియమించింది. అంజనప్ప బిఏ, బిఈడి, ఎల్‌ఎల్‌బి చదువుకున్నారు. పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం ఈయన స్వగ్రామం. మద్యతరగతి కుటుంబానికి చెందిన అంజనప్ప ఏజిపిగా నియామకం కావడంతో కుటుంబ సభ్యు లు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలి పారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేలు సాయిప్ర సాద ెరెడ్డి, బాలనాగిరెడ్డి, యువనేతలు ప్రదీప్‌రెడ్డి, ధరణిరెడ్డి, మనో జ్‌రెడ్డిలకు అదేవిధంగా తోటి న్యాయవాదులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఏ

**తుంగభద్ర(మంత్రాలయం), నవంబర్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం కర్నూలు పట్టణానికి చెందిన అమీలియో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 270 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో 36 మందికి డిసెంబర్ 3న ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సిఐ భాస్కర్, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, డాక్టర్లు యశోద, గోవర్ధన్, లక్ష్మణ్, రాయలసీమ స్వచ్ఛంద సేవ అధ్యక్షులు సింహ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీలలో బహుమతులు

### అక్స్ఫర్డ్ డిక్షనరీలను అందచేసిన కేంద్ర సమాచార ప్రసార శాఖ జోనల్ డైరెక్టర్ శివహరి నాయక్



**కర్నూలు నవంబర్ 24, ప్రభాతవార్త :** కేంద్ర సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన కెవిఆర్ ప్రభుత్వ కళాశాల మరియు ఇందిరా గాంధీ మెమోరియల్ పాఠశాల విద్యార్థినులకు అక్స్ఫర్డ్ డిక్షనరీ లను కేంద్ర సమాచార ప్రసార శాఖ జోనల్ డైరెక్టర్ శివహరి నాయక్ అందచేశారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో వరుసగా రెండో రోజు కేంద్ర సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార శాఖ జోనల్ డైరెక్టర్ శివహరి నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు గారు సహాయ సహకారాలు చాలా బాగా అందించారని పేర్కొన్నారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో కెవిఆర్ ప్రభుత్వ కళాశాల మరియు ఇందిరా గాంధీ మెమోరియల్ పాఠశాల విద్యార్థినులకు వ్యాస పోటీలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా బాగా రాసిన విద్యార్థినులను ఎంపిక చేసి వారికి అక్స్ఫర్డ్ డిక్షనరీలను అందచేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన స్టాల్ లు అధికారులు చాలా బాగా ఏర్పాటు చేశారని విద్యార్థులు ఆ స్టాల్స్ సందర్శించి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకున్నారని అన్నారు. ఆ స్టాల్స్ ఏర్పాటు చేసిన అధికారులకు శాలువా కప్పి, మెమెంటో లు అందించడం జరిగిందని అన్నారు. ఐసిడిఎస్ పీడీ కేఎల్ఆర్ కె కుమారి, కేంద్ర సమాచార ప్రసార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న గుంతరఘు దంపతులు

**తుగ్గలి, నవంబరు 24, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధితో పాటు పేదప్రజల సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో రూ.1కోటి65లక్షలతో తారు రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ గుంతాదేవి, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, స్థానిక వైసిపి నాయకుడు, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘులతో పాటు పీల్డ్ అసిస్టెంట్ సుంకప్ప, మురళీ, రవి, పి అనుమప్ప, దివాకర్, సుధాకర్, తీరప్ప, కన్నయ్య, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను గుంత రఘు దంపతులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జొన్నగిరి నుండి రాంపల్లి క్రాస్ రోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ రహదారి శిథిలావస్థకు చేరడంతో ప్రజలు, వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. జొన్నగిరి నుండి రాంపల్లి క్రాస్ రోడ్డు వరకు పనులు పూర్తయితే రోడ్డు అవస్థలు తొలుగుతాయని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్, ఎంపిపి భర్త రంగన్న, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, పగటిరాయి జగన్నాథ్‌రెడ్డి, కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉప్పరపల్లి సురేంద్రనాథ్‌రెడ్డి, కాంట్రాక్టర్లు రెడ్డప్పరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాంపురం గంగాధర్, ఓబులేషు, భీమా నాయక్, రామాంజనేయులు, స్పెషల్ ఆఫీసర్ ఆదిశేషయ్య, పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి, విఆర్ఓ కిరణ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలను పక్కనపెట్టి చలానాలకే పరిమితమైన పోలీసులు



శ్రీనివాస సెంటర్‌లో ధర్నాచేస్తు_న్న సిపిఐ నాయకులు

**నంద్యాల హాస్పటల్, నవంబరు 24, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నంద్యాల్లో ట్రాఫిక్ సమస్యలు అధికమై ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్న పోలీసుల వైఖరికి నిరసనగా సిపిఐ అధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్ధిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సోమన్న, శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, ఆర్ సామేల్, సుబ్బయ్య, జిలాని బాషలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ విఫరీతంగా పెరిగిపోయిందని పోలీసు అధికారులు మొద్దు నిద్ర పోతున్నారన్నారు. పట్టణంలో పగలు, పెద్ద పెద్ద లారీలు, పెద్ద పెద్ద లోడులతో ఎప్పుడు పడితే అప్పుడు రావడం జరుగుతుందన్నారు. కేవలం చలానాలకే పరిమితమయ్యారని అరోపించారు. పట్టణంలో ట్రాక్టర్లు, బారీ వాహనాలు అతివేగంగా నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని పేర్కొన్నారు. ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ అధికారులు సమస్యలపై దృష్టిపెట్టాలని వారు కోరారు. ఈసందర్భంగా భారీ నిరసన, ర్యాలీ నిర్వహించారు.

## అక్రమంగా మద్యం ప్యాకెట్లు కలిగి ఉన్న వ్యక్తులు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సెబ్ పోలీసులు

**ఆదోనిటౌన్, నవంబర్24, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణానికి చెందిన మూస మస్జీద్ వద్ద బోయ రమేష్ మరియు బోయ జయలక్ష్మి అనే ఇద్ద రు వ్యక్తులు చెరొక సంచిలో 140 మరియు 35 ఓసీ డీలక్స్ కర్ణాటక మద్యం ప్యాకెట్లను కలిగి ఉండడంతో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ గురువారం విలేకరులకు తెలిపారు. అక్రమంగా మద్యం తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా మద్యాన్ని కలిగి ఉన్నా, అమ్మినా, తరలించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ శివప్రసాద్, డీటీఎఫ్ ఎస్ఐ స్వామినాథన్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం



**ఆలూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. గురువారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఎస్ఎఫ్ఐ మండల 7వ మహాసభలో రెండోరోజు నూతన కమిటీని 15మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మినారాయణ, పోతురాజు, మండల సహాయ కార్యదర్శులుగా నీలకంఠనాయక్, రవి, మహాలక్ష్మి, మండల ఉపాధ్యక్షులుగా గిరిమూర్తి, వీరస్వామి, సుమలత, మండల కమిటీ సభ్యులుగా నరసింహ, హరికృష్ణ, బీరప్ప, శ్రీరాములు, పరమేష్, ఉమామహేశ్వరి, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ మండల కోకన్వీనర్‌గా ఇందుశ్రీలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆలూరు మండల విద్యాభివృద్ధికి ప్రభుత్వంపై, ప్రజాప్రతినిధులపై, అధికారులపై పోరాట ఉద్యమాలు చేసి ఒత్తిడి తీసుకొచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తికొండ నందు పెరేడ్‌కు హాజరైన పి మహేష్‌కుమార్



పెరేడ్‌లో పాల్గొన్న హోంగార్డ్స్

**పత్తికొండ, నవంబరు 24, ప్రభాతవార్త :** పత్తికొండ సబ్ డివిజన్‌గా ఏర్పడిన తర్వాత గురువారం ఉదయం 6గంటలకు గోపాల్ ప్లాజా గ్రౌండ్ నందు హోంగార్డ్స్ సదరన్ రేంజ్ కమాండెంట్ పి మహేష్ కుమార్ నాన్ క్యాడర్ ఎస్పీ పెరేడ్‌కు హాజరు కావడం జరిగింది. అలాగే హోంగార్డ్స్ ఆరోగ్య సమస్యల గురించి అలాగే వారికి వెల్ఫేర్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్‌స్టేషన్‌లో విధి నిర్వహణ గురించి, ప్రజలతో ఎలా మాట్లాడాలో చెప్పడం జరిగింది. ఈ పెరేడ్‌కు వివిధ పోలీస్‌స్టేషన్లలో వెల్దుర్తి, క్రిష్ణగిరి, పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, జొన్నగిరి, దేవనకొండ, పత్తికొండ ఫైర్ స్టేషన్ నుండి మొత్తం 35మంది హోంగార్డ్స్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐలు హనుమంతరెడ్డి, వెంకటేశ్వర్లు, హోంగార్డ్ స ఇంచార్జ్ ఏఆర్ ఎస్ఐ వెంకటనాయక్, రూరల్ సిఐ రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా కోసం కొత్తపైప్‌లైన్



నూతన పైప్‌లైన్ ద్వార నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

**ఆదోని రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో తాగునీటి సరఫరా కోసం కొత్త పైప్‌లైన్ వేసినట్లు సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ, గ్రామ వైసిపి నాయకుడు అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డిలు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామంలో తాగునీటి సరఫరా కోసం రూ.2లక్షలు తమ సొంత నిధులతో కొత్త పైప్‌లైన్ వేయడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్దే తమ ధ్యేయమని అన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతన పైప్‌లైన్ వేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ స్తంభాన్ని మార్చిన అధికారులు



**బనగానపల్లె, నవంబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట ప్రాథమిక పాఠశాల సమీపంలో ఎన్నో సంవత్సరాలుగా ఇనుప విద్యుత్ స్తంభం వంకరలు తిరిగి ఉన్న కూడా విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. ప్రమాదకర స్థితిలో ఉండడంతో వాహనదారులు, పాదచారులు, ఇతర ప్రాంతాల వారు కొద్ది సంవత్సరాల నుండి ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం వంకర తిరిగిన ఇనుప స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం దొరికింది. ఈ మేరకు స్థానికులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అహమ్మద్ కబీర్ సాహెబ్ ఉరుసు ఉత్సవాలు



ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు

**బనగానపల్లెరూరల్, నవంబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక పోలీస్ సర్కిల్ ఆఫీస్ సమీపంలోని దర్గాలో భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ హజరత్ అహమ్మద్ కబీర్ సాహెబ్ గంధం, ఉరుసు ఉత్సవాలను బుధవారం, గురువారాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్యార్మీ నెలలో అమావాస్య దినమైన బుధవారం రాత్రి ఉరుసు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గంధం కార్యక్రమంలో భాగంగా జెండా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పక్కీర్లు చిత్రవిచిత్ర విన్యాసాలు చేస్తూ దబ్బనం లాంటి పదునైనా ఇనుప చువ్వలను శరీరం పై గుచ్చుకొని ప్రదర్శన నిర్వహించారు. గురువారం ఉదయం దర్గా వద్ద ఉరుసు సందర్భంగా భక్తులకు అన్నదాన వితరణ గావించారు. ఈ ఉరుసు కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి ఫాతేహాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## షాదిఖానా, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**గడివేముల, నవంబర్24, ప్రభాతవార్త ;** మండలంలోని గని గ్రామంలో గురువారంనాడు నంద్యాల ఆర్‌డీఓ ఎ.శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కోట దగ్గరలో ముస్లింల షాదిఖానాకు, కురువ (బీసీ) వారికి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కోసం 40 సెంట్ల అనువైన స్థలాన్ని పరిశీలించారు. అలాగే సెకండ్ ఫేస్ ఇళ్ల స్థలాల పంపిణీ కోసం గడివేములలోని మోడల్ స్కూల్ వద్ద స్థలం అనువైనదా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు వలస వెళ్లకుండ వసతి గృహంలో విద్యనభ్యసించాలి

**హొళగుంద, నవంబరు 24, ప్రభాతవార్త :** విద్యార్థులు వలస వెళ్లకుండ వసతి గృహంలో విద్యనభ్యసించాలని ఎంపిడిఓ దాసునాయక్, మండల విద్యాధికారి ఈరన్నలు అన్నారు. మండల కేంద్రమైన హొళగుందలో పాత కడ్లేమాగి పాఠశాల భవనంలో కాలానుగున వసతి గృహమును గురువారం ఎంపిడిఓ దాసునాయక్, ఎంఈఓ ఈరన్నలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ సర్వ శిక్ష అభియాన్ వారి సౌజన్యంతో అంబేద్కర్ ఎస్‌హెచ్‌జి వారికి నిర్వహణ భాద్యతలు అప్పచెప్పడం జరిగిందన్నారు. తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలస వెళ్లకుండ ఇక్కడే వసతి గృహంలో ఉండి విద్యను అభ్యసించడమే సీజనల్ హాస్టల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వ్యవసాయ పంటలు సరిగా పండక పేదరికం వల్ల ప్రత్యేక వలస వెళ్లడం జరుగుతుందని వారితో పాటు వారి పిల్లలు వలస వెళ్లడం వల్ల విద్యకు దూరమవుతారని భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీజనల్ హాస్టళ్లను ప్రతి ఏటా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఉషోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నహ్యాట నాగరాజు, వెలుగు ఏపిఎం హనుమంతు, మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఉప సర్పంచ్ భర్త దొడ్డబసప్ప, రిలయ న్స్ ఫౌండే షన్ సమన్వయ కర్త నాగరాజు, సిఆర్‌పిలు లక్ష్మప్ప, రేణుక, తుకారాం, కంప్యూటర్ ఆపరే టర్లుపంపాపతి, సాయిభేష్, సచివాలయసిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతకు విజ్ఞాన ప్రదర్శన ఎంతో అవసరం

**దేవనకొండ, నవంబరు 24, ప్రభాతవార్త :** విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విజ్ఞాన ప్రదర్శన ఎంతో అవసరమని దేవనకొండ జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి అన్నారు. గురువారం స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు శస్త్ర సాంకేతిక రంగాలపై నైపుణ్యత సాధించడానికి పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుభాషిణి మాట్లాడుతూ పాఠశాలలో 6నుండి10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాలకు సంబంధించి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి విద్యార్థులు వివిధ రంగాలకు సంబంధించిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలు చూసి ప్రయోగాలు బాగున్నాయని ప్రశంసించారు. విజ్ఞాన ప్రదర్శన వల్ల విద్యార్థులలో మానసిక ఒత్తిడి తగ్గడమే కాకుండ వారిలో దాగివున్న నైపుణ్యాలు వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసుబ్బయ్య, శివలక్ష్మి, గంగావతి, విశ్వనాథం, ఈడి మద్దిలేటిలు పాల్గొన్నారు.


## e-Procurement Notice

**Nandikotkur Municipality, Old Bus stand, Nandikotkur, Telephone No 08513 - 280312., e-mail id: mc.nandikotkur@cdma.gov.in**

E-Tender :

Tender Notification No. 1)3-22& 6-2/14th FC 2019-20/Engg/Works/NDKTR/ 2020, Dt:24/11/2022(5th Call)of Nandikotkur Municipality.
2) 7-4 & 7-6/14th F.C 2018-19 2nd Installment B.G/ENGG/Works/NDKTR/2020,Dt:24/11/2022 (5th Call) of Nandikotkur Municipality.
3) 5-11,5-12 & 8-4 to 8-5/14thFC B.G 2017-18/ENGG/Works/NDKTR/2020, Dt:24/11/2022 (7th Call)of Nandikotkur Municipality.
4) 3-1&3-4/15th F.C untied Grant 2020-21 2nd Installment/Works/NDKTR/2022, Dt:24/11/2022 (3rd Call) of Nandikotkur Municipality.
5) 14/GGMP/Works/NDKTR/2022,Dt:24/11/2022 of Nandikotkur Municipality.
6) 15-1& 15-6/15th F.C untied Grant 2020-21 2nd Installment/Works/NDKTR/2022, Dt: 24/11/2022 (1st Call) of Nandikotkur Municipality.
7) 16/General Fund/Works/NDKTR/2022, Dt:24/11/2022 of the Nandikotkur Municipality

| | |
|---|---|
| Name of the grant | 14th F.C 2019-20 - (5th Call)<br>14th F.C 2018-19 2nd Instalment - (5th Call)<br>14th F.C 2017-18 B.G - (7th Call)<br>15th F.C 2020-21 2nd Installment - (3rd Call)<br>GGMP - (1st Call)<br>15th F.C 2020-21 2nd Installment - (1st Call)<br>General Fund - (1st Call) |
| No. of works | Last Date: 02/12/2022 Time: 4:00 P.M<br>02 Works - (5th Call)<br>02 Works - (4th Call)<br>04 Work s - (7th Call)<br>02 Work - (3rd Call)<br>Last Date: 12/12/2022 Time: 4:00 P.M<br>01 Works - (1st Call)<br>06 Works - (1st Call)<br>01 Works - (1st Call) |
| Tender Document download Start Date | Date: 25.11.2022 Time:11:00 A.M |
| Tender Document download end date and time | Date: 02.12.2022 Time :3:00 P.M |
| Last date and time of receipt of Bids | Date: 02.12.2022 Time: 4:00 P.M |
| Date & Time for opening of Technical Bid | Date: 03.12.2022 Time: 10:00 A.M |

E-Tender Website : https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications /Communication : mc.nandikotkur@cdma.gov.in
Note: Any addendum /corrigendum /bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's : 8333903567, 8333903566
Further details can be seen @ e-procurement market place at www.apeprocurement.gov.in

sd/- (P.Kishore) Commissioner Nandikotkur Municipality

## పనిచేయని హైవే లైట్లు



నగరంలో హైవే రహదారిపై వెలగని లైట్లు

**కర్నూలు క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఎన్‌హెచ్‌ఎస్ మెయిన్‌రోడ్డు పొడువునా ఉన్నలైట్లు పనిచేయడం లేదు. దీని వల్ల మూగజీవాలు, మనషులు, ప్రమాదాల బారినపడి జీవితం కోల్పోతున్నారని కస్తూరి నగర్ మద్దయ్య అన్నారు. ప్రభుత్వం ట్రాఫిక్ నియమ నిబంధనలు అంటూ కొన్ని చలనాలు సక్రమంగా, కొన్ని చలనాలు అక్రమంగా ప్రజలపై పెనుభారం మోపడం పోలీసులు ఎంతో శ్రద్ద వహిస్తున్నారు. అన్నింటికంటే ముందు ప్రభుత్వం నియమించిన నిబంధనలు ప్రభుత్వ అధకారులు పాటించాలని ఆయన ప్రశ్నించారు. నగరంలో ప్రతిరహదారిలో సరైన వసతులు కల్పించకుండా భారీకెట్లు నిర్మించకుండా పార్కింగ్ లైన్ వేయకుండా ఇష్టానుసారంగా ప్రజలపై ఈచలానాల పేరుతో ఫైన్‌లు వేస్తు ఇబ్బందికరంగా వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారన్నారు. అలాగే నగరంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిలపై ఏర్పాటు చేసిన లైట్లు వెలగడం లేదని ఈవిషయం హైవే అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రస్తుత రిజిష్టర్ ఆఫీసుముందున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపై లైట్లు వెలగకపోవడం బాధకరం అన్నారు. హైవే అధికారుల నిర్లక్ష్యానికి ఏ ప్రాణాలు బలికాబోతున్నాయి స్థానికుడు అవేదన వ్యక్తం చేశారు. ఈనిర్లక్ష్యానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమన్నారు. ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకొని లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ ఫార్మసీ వారోత్సవాలు




మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు విద్య, నవంబరు 24, ప్రభాతవార్త :** నగరంలోని మదర్ థెరిస్సా ఫార్మసీ కళాశాల యందు జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో క్రికెట్, కబడ్డీ కార్యక్రమ పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాలకు చెందిన డైరెక్టర్ ఆదిమూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టర్ డా.స్టిల్లా సతీష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.సురేష్, అకడమిక్ డీన్ ఎం రాజ్‌కుమార్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాడు బ్యాక్ వాటర్‌లో గుర్తుతెలియని యువకుడి శవం



**జూపాడుబంగ్లా ,నవంబర్ 24 ప్రభాతవార్త :** జూపాడు బంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ బ్యాక్ వాటర్‌లో గురువారం గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని మత్స్యకారులు గుర్తించారు. నూతన హెడ్‌రెగ్యూలేటర్ మూడవ గేటు గ్రూస్‌లో తేలిన శవాన్ని వారు కనుగొన్నారు. మృతుడు ఆనంద కలర్ టీ షర్టు, లైట్ బ్లూకలర్ జీన్సు ప్యాంట్, నడుముకు బెల్టు. తలకు మంకీ క్యాప్,ధరించారు. ముఖం కనపడకుండా గొంతు చుట్టూ టవల్ బింగించిన శవం బోర్లపడివుంది. ఈ సమాచారాన్ని మత్స్యకారులు ఇటు జూపాడుబంగ్లా పోలీసులకు , అటు పాములపాడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హెడ్‌రెగ్యూలేటర్ భూభాగం అంతా పాములపాడు పోలీస్‌స్టేషన్ పరిదిలోకి వస్తుందని మృతదేహం తమ పరిధిలోకి రాదని జూపాడుబంగ్లా పోలీసులు,, పోతిపాడుహెడ్ రెగ్యూలేటర్ తమ పరిధిలోకి రాదని ఇటు పాములపాడు పోలీసులు సందిగ్దంలో పడినట్లు సమాచారం. దీంతో సరిహద్దు వివాదం నెలకొనడంతో రిజ్వాయర్‌లో వున్న శవాన్ని వెలికితీత తీవ్రజాప్యం జరుగుతుందని సమాచారం. సాయంత్రం 5గంటలైన మృత దేహం వద్దకు ఎవ్వరు రాకపోవడంతో పోలీసులను పలువురు విమర్శిస్తున్నారు. రెగ్యూలేటర్ దగ్గరకు వెళ్లితే దురువాసన వెదజల్లుతుందని జాల్లరు, చాబోలు గ్రామస్థులు వాపోతున్నారు. గుర్తు తెలియని యువకుడు ప్రమాదవశాత్తు రిజ్వాయర్‌లో పడి మృతి చెందరా..? లేక ఎవ్వరైనా హత్య చేసి శవాన్ని జలాశయంలో పడివేశారా.? అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఏదిఏమైనా గుర్తుతెలియని యువకుడిది ఆత్మహత్యా..హత్యా అనే విషయాలు పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది.

## జిల్లా అధ్యక్ష పదవికి బాలనాగిరెడ్డి రాజీనామా



**మంత్రాలయం, నవబం ర్ 24, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వైసిపి పార్టీ అధ్యక్ష పదవికి మంత్రాలయం ఎంఎ ల్‌ఏ వై.బాల నాగిరెడ్డి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ గురువారం మాట్లాడుతూ గత కొంతకాలం గా వైసిపి పార్టీకి జిల్లా అధ్యక్షునిగా సేవలు అందించినట్లు తెలిపారు.గతంలో కూడా నేనుజిల్లాకేంద్రంలో ఉండే మేయర్ బివై రామయ్యకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రికి,సజ్జల రామకృష్ణారెడ్డికి తెలియజేసినట్లు చెప్పారు.కాకపోతే కొద్దిరోజులపాటు జిల్లా అధ్యక్ష పదవి చేపట్టాలని అధిష్టానం ఆదేశించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇన్నిరోజులు జిల్లా పార్టీ అధ్యక్షునిగి సేవలు అందించినట్లు చెప్పారు.నా అభిప్రాయాన్ని గౌరవించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలు పార్టీ జిల్లా అధ్యక్షులుగా బివై రామయ్యను ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇన్నిరోజులు నాకు సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సంక్షేమ పథకాలకు అర్హతే ప్రమాణికం

### - పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, నవంబరు 24, ప్రభాతవార్త :** అర్హత ప్రమాణికంగా వైసిపి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు సర్పంచ్ పాటిల్ హారికరెడ్డి,సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి,వైసిపి నాయకులు మధుయాదవ్,చంద్రశేఖర్‌రెడ్డితో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారు పొందిన లబ్దిని వివరిస్తూ ప్రతి ఇంటికి బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. అలాగే పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను,మధ్యాహ్నా భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యేను పెండేకల్ ఆర్ఎస్ ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయుడు శివశంకర్,వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు పూలబొకేను అందచేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ మూడున్నరేళ్లలో జగనన్న పాలన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయన్నారు. దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందిం చడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా కులమతాలు చూడకుండ అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. ప్రజలకు మరింత మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,మండల కన్వీనర్ జిట్టా నాగేష్,పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి,అట్లా బసిరెడ్డి,లలితా రామ చంద్ర,శభాష్‌పురం హనుమంతు,మారెళ్ల సుధాకర్‌రెడ్డి,లింగన్న,నాగభూషణం రెడ్డి,రామలింగయ్య,పల్లె రంగనాథరెడ్డి, కొట్టాల వెంకట్‌రాముడు,గిరిగట్ల విష్ణువర్ధన్‌రెడ్డి,శభాష్‌పురం రాఘవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చాణక్య,చెన్నంపల్లి సుంకన్న,శభాష్‌పురం రవి, విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు,ముక్కెళ్ల లక్ష్మణస్వామి,తహశీల్దార్ రవి,ఎంపిడిఓ మెహబూబ్ భాషా,ఈఓఆర్‌డి వీరరాజు,ఆర్ఐ సుధాకర్‌రెడ్డి,హౌసింగ్ ఏఈ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హనుమంతు,పంచాయతీ సెక్రటరీ అంకాలప్ప, సచివాలయ సెక్రటరీ ప్రభాకర్,విఆర్ఓ వెంకట్‌రాముడు,ఏపిఓ రామకృష్ణ,వెలుగు సిసి ఆచారి,టిఏ షేక్షావలి,ఫీల్డ్ అసిస్టెంట్‌లు రమేష్,సందీప్ రాజు,చిరంజీవితో పాటు నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మను

## బహుళ అంతస్థుల్లో చిన్నారుల విద్య

### - ప్రాణాలకు ముప్పు - నిన్న గురురాఘవేంద్ర, నేడు గుడ్‌షెప్పర్డ్ పాఠశాల - సమస్యలు జరిగితినే అధికారులు అటువైపు




గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో బహుళ అంతస్థు

**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖాధికారుల వైఫల్యమా, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నిర్లక్ష్యదోరణితో చిన్నారుల జీవితాలు చితికి బుగ్గిపాలవుతున్నాయి. జిల్లాలో ఇటీవల జరిగిన పలు సంఘటనలు దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.ప్రైవేట్ పాఠశాలలు బహుళ అంతస్థు (నాలగైదు)ల్లో విద్యాబోధన చేస్తున్నారన్న అరోపణలు అధికంగా ఉన్నాయి. నిన్ను గురురాఘవేంద్ర పాఠశాలలో ఓ విద్యార్థి మరణం మరువకముందే గురువారం గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో మరో విద్యార్థి బహుళ అంతస్థు నుంచి కిందపడడం, పరిస్థితి విషమంగా ఉండడం యాజమాన్యాల నిర్లక్ష్యానికి గురవుతున్నారు. బండిఆత్మకూరు కెజిబివి పాఠశాలలో పదవతరగతి విద్యార్థి అత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. అధికారులు,ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు ఓ పదిరోజుల పాటు హడావిడి చేశారు. తరువాత ఆ సంఘటన గురించి ఊసేలేకపోవడం విశేషం. ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖాధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాస్థాయిలో సమావేశాలు ఏర్పానటు చేయాల్సి వస్తే ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం విశేషం. ఇటీవల సైన్స్‌ఫేయిర్ జిల్లాస్థాయిలో జరిగితే గురురాఘవేంద్ర పాఠశాలలో ఏర్పాటు చేయడం విద్యాశాఖపై పలు విమర్శలు వచ్చాయి. విద్యార్థులకు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు యాజమాన్యాలు కనీసం తల్లిదండ్రులకు కూడ సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. పాఠశాలలు, విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు, పెన్సిళ్లు, టై, బెల్టుతో సహా అదే పాఠశాలలో కొనాలనే నిబంధన విద్యార్థుల తల్లిదండ్రులను మింగుడు పడడం లేదు. నాలుగు సంవత్సరాల చిన్నారులు నర్సరీలో చేరాలంటే ఏడాదికి సుమారు రూ.40 వేలు చెల్లించాల్సిన దుస్థితి రావడం మరి విద్యాశాఖ మొద్దు నిద్రకు అనవాలుగా ఉంది. పలు ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు తల్లిదండ్రులపై అధికభారాన్ని మోపుతుంది. నాలుగు అంతస్థుల భవనంపైన 1, 2, 3, 4 తరగతుల విద్యార్థులకు తరగతులు నిర్వహించడం వారి పుస్తకాలు, క్యారెర్, బ్యాగ్‌తో అవస్థలు పడుతున్నారు. ఈవిషయం యాజమాన్యాలకు తల్లిదండ్రులు తెలిపినా పట్టించుకున్న దాఖలాలు లేవు. బహుళ అంతస్థులకు అనుమతులు మున్సిపల్ అధికారులు, అగ్నిమాపక అధికారులు, విద్యాశాఖ అనుమతులున్నాయా అన్న కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పలు పాఠశాలలు ప్రధాన రహదారి పక్కనే ఉండడం కూడ పలు ప్రమాదాలకు తావిచ్చే అవకాశాలు ఉన్నాయి. పాఠశాలల సమయాల్లో వేళల్లో ట్రాఫిక్ పోలీసు సక్రమంగా పనిచేయడం లేదు. ఆ సమయంలో వాహనాలను నియంత్రించడంలో వైఫల్యం చెందారు. జిల్లా కలెక్టర్ ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలని నంద్యాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గపడ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**కల్లూరు, నవంబర్24, ప్రభాతవార్త:** కల్లూరు అర్బన్‌లోని 37వ వార్డులోని 97వ సచివాలయం వీకర్‌సెక్షన్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ సానా శ్రీనివాసులు,సాపూరి మాధురి,పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రతి గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల గురించి అందరికి తెలుపుతూ అలాగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి వివరిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే వార్డును అభివృద్ధిని చేసిన కార్పొరేటర్‌ను అభినందిస్తూ అలాగే జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, 37వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు షరీఫ్, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఖాదర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిని హనుమంతరెడ్డి, దిశ కమిటీ మెంబర్ ఎరుకల రాజు,పలువురు కార్పొరేటర్లు,వైఎస్సార్‌సీపీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

## ప్రభుత్వ పథకాలు అందరికి చేరాలి

### -ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్



గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

**కర్నూలు మున్సిపాలిటి, నవంబరు 24, ప్రభాతవార్త:** నగరంలోని స్థానిక 9వ వార్డు 22వ సచివాలయ పరిధిలో గురువారం కర్నూలు శాసన సభ్యులు హాఫీజ్ ఖాన్ గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేను కాలనీలోని ప్రజలు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. గడప గడప కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తు లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి పొందిన లబ్దిని తెలుపుతూ సంక్షేమ పథకాలు ఎన్ని రూపాల్లో ప్రభుత్వం ప్రజలకు బాసగా నిలుస్తుందో ప్రజలందరికి వివరించారు. విధుల్లో ఉన్న సమస్యలు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడ తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. వీధుల్లో అక్కడక్కడా బోర్ల మరమ్మత్తులు వెంటనే పరిష్కరించారు. ఈకార్యక్రమంలో స్థానిక 9వ వార్డు కార్పొరేటర్ పుల్లమ్మ, వైసీపీ నాయకులు నవీన్ కుమార్, కార్పొరేటర్ యూసుఫ్, తబ్రేజ్, నజీర్‌బాయి, రాజశేఖర్, విజయ్, సలాంబాయి, శోభారాణి, అరుణ, అక్బర్, మహేష్, జగదీష్, వర్కుఇన్‌స్పెక్టర్ మాలిక్‌బాష, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిబయట పిల్లలు 4,422

### - వారంలోరోజుల్లో పాఠశాలలో చేర్చాలి

- అందరికి విద్య - ప్రభుత్వ పాఠశాలల ధ్యేయం
- రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి



విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టరు, డిఇఓ

**నంద్యాల విద్య, నవం బరు 24, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో 4,422 మంది పిల్లలు బడిబయట ఉన్నారని వీరిని వారంలో రోజుల్లో పాఠశాలలో చేర్పించేందుకు పకడ్బందిగాచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ డిఇఓ అనురాధను రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఆదేశించారు. గురువారం విడియోకానఫ్రరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో, డిఇఓలతో, ఇంజనీరింగ్ అధికారులతో విడియోకానఫ్రరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 342 మంది పిల్లలు మాత్రమే పాఠశాలల్లో చేర్పించారని మిగిలిన వారి ఏమిటని ప్రశ్నించారు. జగనన్న విద్యాకానుక కిట్లు 100 శాతం పంపిణి చేసినప్పటికి బయోమెట్రిక్ హాజరులో పెండింగ్‌సమస్యను పరిష్కరించాలని సూచించారు. రెండవ దశ మనబడి నాడు నేడు కింద వేగవంతంగా పనులు పూర్తిచేయాలన్నారు. పనుల్లో రాజీపడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పేవిధంగా ఎంఇఓలకు, సిఆర్పీలకు తక్షణమే అదేశాలు జారీచేయాలని జిలా కలెక్టరు, డిఇఓను అదేశించారు. కార్యక్రమంలో డిఇఓ అనురాధ, పిఆర్ఎస్ఇ రాంమోహన్, సెక్టోరియల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రెండో పంటకు ఎల్ఎల్‌సీ నీరు ఇవ్వాలని డిమాండ్

### - ఎల్లెల్సీ కాలువ మాజీ చైర్మన్ రామస్వామి



**ఆదోనిలీగల్, నవంబర్24, ప్రభాతవార్త ;** ఈ యేడాది రైతులకు సరైన పంటలు రాక, అనేక కష్టాలు పడ్డారని, రెండో పంటకు ఎల్లెల్సీ కాలువనీరు ఇవ్వాలని మాజీ ఎల్ఎల్‌సీ చైర్మన్ కె.రామస్వామి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే ఆంధ్ర రైతులు వేసుకున్న మిరప, పత్తి, వరి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. డిశంబర్ నుంచి మార్చి వరకు వేసుకునే రెండో పంటకైనా ఎల్లెల్సీ నీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని తుంగభద్ర డ్యాం ఎస్ఐ శ్రీధర్, ఈఈ (బళ్లారి) నీలకంఠరెడ్డిలను కోరారు. రైతులు దేశానికి వెన్నెముకలాంటి వారన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించుకోవాలన్నారు. రైతులు పంటలు పండిస్తేనే తినడానికి ప్రతిఒక్కరికి తిండి లభిస్తుందన్న విషయాన్ని రామస్వామి గుర్తు చేశారు. కావునా తుంగభద్ర డ్యాం ఎల్లెల్సీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 26న ఎక్సైజ్ కేసులో సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట : సిఐ ఈశ్వరయ్య

**ఆలూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** 26వ తేదీన ఆలూరు సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లలో ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్న సిఐ ఈశ్వరయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు పత్తికొండ డిఎస్పీ పర్యవేక్షణలో 26వ తేదీన ఉదయం 9గంటలకు ఆలూరు పోలీస్‌స్టేషన్ వెనుక గల ఖాళీ స్థలంలో వేలం పాట నిర్వహించబడునని వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆరోజున వేలంపాటలో పాల్గొనాలని సూచిం చారు. వేలం వేయబడు పోలీస్‌స్టేషన్‌ల వివరాలు ఆలూరు-10, ఆస్పరి-2, చిప్పగిరి-14, హొళగుంద-22, హాలహర్వి-36 మొత్తం 84వాహనాలకు వేలంపాట జరుగునని తెలిపారు.

## జలజీవన్ మిషన్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం సభ్యులు

**బనగానపల్లె, నవంబర్24, ప్రభాతవార్త:** మండలంలోని తమ్మడపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నిలువుగండ్ల,జంబులదిన్నె గ్రామాల్లో జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను సెంట్రల్ టీమ్ సభ్యులు ఏన్‌వాష్ ఎక్స్‌పర్ట్స్ చిరంజీవి సైకియా, ఈర్‌జీఏ బేగ్, జిల్లా ఇంజనీరింగ్ ఆఫీసర్ సి.హెచ్.మనోహర్ గురువారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ మరియు సురక్షితమైన తాగునీరు పైపుల ద్వారా అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అలాగే గ్రామ కమిటీ మరియు పారిశుద్ధ్య కమిటీ నిర్మాణం వారికి సంబంధించి బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు ఎఫ్‌టికె పై 5 మంది మహిళలకు శిక్షణ,నీటి పన్నులు,నీరు మరియు పారిశుద్ధ్య పనుల యాజమాన్యం నిర్వాహణ గురించి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, జె.జె.యం జిల్లా ప్రాజెక్టు మానిటరింగ్ సభ్యులు విజయరాజు, భీమశంకర్‌రెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



జలజీవన్ మిషన్ పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

## నాడు నేడులో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన..



భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి

**కోసిగి, నవంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యను సంపూర్ణంగా అందించేందుకు గానీ నాడు-నేడు కింద పాఠశాలల గదులను పునర్మించి వాటికి కొత్త హంగులను తీర్చి దిద్దడం జరుగుతుందని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు..గురువారం కోసిగిలోని హిందూ బాలికల పాఠశాలకు నాడు నేడు కింద మంజూరైన అదనపు గదుల నిర్మాణానికి సంబందించి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మలతో కలసి ఆయన శంకుస్థాపన చేసారు..ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందన్నారు.. విద్యార్థులకు మెరుగైన వసతులు కచ్చితంగా కల్పించాలని తద్వారా పేద విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు..అందుకే ఎన్నో కోట్లాది రూపాయలను వెచ్చించి నాడునేడు కింద ప్రతి పాఠశాలను పున: నిర్మిస్తున్నాడన్నారు..బడికి వచ్చే పిల్లలకు తరగతి గదులు ఆహ్లాదకరంగా ఉండాలని తరగతికి వచ్చేందుకు ప్రతి పిల్లవాడు ఇష్టపడాలనే సంకల్పంతో నూతన హంగులను సమకూర్చి పాఠశాలలను మెరుగు పరుస్తున్నాడని తెలిపారు.. అనంతరం భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, పాఠశాల సిబ్బంది, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ



**హొళగుంద, నవంబరు 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 9 అదనపు గదులు మంజూరు కావడంతో ఎంపిడిఓ దాసునాయక్,ఎంఈఓ ఈరన్న, సర్పంచ్ కురుమ చాముండేశ్వరి,విద్యాకమిటీ చైర్మన్‌లు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దాసు నాయక్,యువనేతలు దర్గప్ప,ఎస్‌కె గిరిలు మాట్లాడుతూ అదనపు గదుల నిర్మాణానికి రూ.1కోటి6లక్షలు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో నాడు-నేడు ద్వార ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నారన్నారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కబీర్,చైర్మన్ రంగస్వామి, రామన్నగౌడ్,రాఘవేంద్ర స్వామి,లక్ష్మణ్,రాము, మల్లి,రాజా,జేసిబి మంజు,నిజం సూరి,ఈరన్న,మలింగ,ఈరన్న,టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎంఎల్ఏ..



**నందికొట్కూర్, నవంబరు 24, ప్రభాతవార్త :** నందికొట్కూర్ నుండి కర్నూలుకు నూతనంగా ఏర్పాటు చేసిన రెండు బస్సు సర్వీసులను నందికొట్కూర్ ఎంఎల్ఏ ఆర్థర్ ప్రారంభించారు.. గురువారం నందికొట్కూర్ బస్సు డిపోలు ఎంఎల్ఏ నూతన బస్సులకు పూజలు చేసి తానే స్వయంగా కొద్ది దూరం నడిపారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలని అప్పుడే ఆర్టీసి బస్సులను ఎక్కేందుకు ప్రయాణికులు ఇష్టపడుతారన్నారు.. అంతేకాకుండా ప్రతి బస్సు సమయ పాలన పాటించి సకాలంలో ప్రయాణికులను గమ్యస్థానం చేర్చి ప్రజల చేత మన్ననలు పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగేశ్వరరావు, సింగల్‌విండో అధ్యక్షులు సుకూర్మియ, ఆర్టీసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా నియాజ్‌అహ్మద్

### - ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, నవంబర్24, ప్రభాతవార్త ;** జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా మాజీ డిప్యూటీ తహసీల్దార్ నియాజ్‌అహ్మద్ అధికారికంగా నియమితులైనారు. ఈ నేపథ్యంలో గురువారం ముస్లీం మైనార్టీ ఆదోని నాయకులు నియాజ్‌అహ్మద్‌తో పాటు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 2004 సంవత్సరం నుంచి ఆదోని మైనార్టీ నాయకుల సహకారం తనకు అధికంగా ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు మరువలేదన్నారు. మొన్న మాజీ సీఎం బాబు ఆదోనికి వచ్చి రోడ్‌షోలో లేనిపోని విమర్శలు అధికార పార్టీపై చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజలకు అంతా తెలుసునని చెప్పారు. మైనార్టీ నాయకులు, మార్కెట్ యార్డు చైర్మన్ మహబూబ్‌బాషా, మటన్ మస్తాన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 'పేకాట స్థావరాలపై దాడులు

### - రూ.8800 నగదు స్వాధీనం'

**కొలిమిగుండ్ల, నవంబరు 24, ప్రభాతవార్త :** మండలంలోని కోటపాడు, నందిపాడు గ్రామ పరిసరాల్లో పేకాట స్థావరాలపై గురువారం దాడులు నిర్వహించి, రూ.8800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. ఈ సందర్భంగా కోటపాడు వద్ద పేకాట శిబిరంలో 11మంది పేకాట రాయుల్లను అదుపులోకి తీసుకొని, రూ.7200 నగదు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మరోవైపు నందిపాడు గ్రామ సమీపంలో ముగ్గురు పేకాట రాయుల్లను అదుపులోకి తీసుకొని రూ.1600 నగదు స్వాధీనం చేసుకు న్నామని తెలిపారు. మొత్తం 14 మంది నిందితు లు, రూ. 8800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ రమేష్‌రెడ్డి